# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 121 | పేజీలు : 08 | శుక్రవారం | 08-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై
# గవర్నర్ బ్రేక్!

- ప్రభుత్వఏర్పాటుకు విజయ్ ప్రతిపాదనను తిరస్కరించిన గవర్నర్
- తగినంత సంఖ్యాబలం లేదని గవర్నర్ ఆర్వీ అర్లేకర్ అసంతృప్తి
- ఫ్లోర్ టెస్ట్‌కు తాను సిద్ధమని గవర్నర్‌కు స్పష్టం చేసిన విజయ్
- మిత్రపక్షాల మద్దతుపై గవర్నర్‌కు అనుమానాలు, ప్రశ్నలు
- టీవీకే, అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు రిసార్టులకు తరలింపుతో పెరిగిన ఉత్కంఠ



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తమిళనాడు రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలంపై సస్పెన్స్ కొనసాగుతోంది. మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విజయ్ చేస్తున్న వాదనతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్ ఇంకా సంతృప్తి చెందలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్టంభన నెలకొంది.గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు విజయ్‌ను పిలిపించిన గవర్నర్ అర్లేకర్, ఆయన ముందు పలు కీలక ప్రశ్నలు ఉంచారు. అసెంబ్లీలో మెజారిటీకి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, కేవలం 108 మంది సభ్యులున్న టీవీకే ఎలా ప్రభుత్వాన్ని నడుపుతుందని గవర్నర్ ప్రశ్నించినట్లు సమాచారం. ఏయే పార్టీలు మీకు మద్దతు ఇస్తున్నాయో స్పష్టం చేయాలని కోరారు. బుధవారం కూడా

## బిల్లులు సకాలంలో
# విడుదల చేయాలి

ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక : మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో విడుదల చేయాలని పొంగులేటి ఆదేశం

ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్న మంత్రి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఈనెల 20వ తేదీలోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి సూచించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సేకరించి వినియోగించని భూముల్లో అర్హులైన



2

## పక్కా ప్లాన్ తో నాపై
# హత్యాయత్నం

- పక్కా ప్లాన్ తో నాపై హత్యాయత్నం చేశారన్న కౌశిక్ రెడ్డి
- కరీంనగర్ లో కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేసిన బీజేపీ శ్రేణులు
- కర్రలు, కత్తులు, పెట్రో బాంబులతో దాడి చేశారన్న కౌశిక్
- తనను చంపే అవకాశం ఉందని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని మండిపాటు



2

## జైశ్రీరామ్ అంటే
# కొండంత బలం

- మంత్రి కొండా సురేఖ 'జైశ్రీరామ్' వ్యాఖ్యలపై రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం
- కొండా సురేఖ ఏ శాఖకు మంత్రో గుర్తుంచుకోవాలన్న రాజాసింగ్
- జైశ్రీరామ్ అంటే కొండంత బలం వస్తుందన్న రాజాసింగ్
- రేవంత్ రెడ్డి ఆమెను పిలిపించి రాజీనామా కోరాలని డిమాండ్

## రేవంత్ రెడ్డికి
# కనీస కనికరం లేదు

హరీశ్ రావు ఆగ్రహం

- వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన
- నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శ
- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ



2

హైదరాబాద్ పల్స్,భువనగిరి

వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెల ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితిని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శించారు.తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా

## రూ.10 లక్షల వరకు
# వడ్డీలేని రుణాలు

- మహిళా సంఘాలకు తీపి కబురు చెప్పిన సీతక్క
- మహిళా సంఘాల వడ్డీలేని రుణాలను రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించిన మంత్రి సీతక్క
- పెంచిన రుణాలపై వడ్డీని మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడ
- బ్యాంకు వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ కార్యక్రమం



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలోని స్వయం సహాయక సంఘాలకు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క వేసవి కాలంలో చల్లని కబురునందించారు. ప్రస్తుతం ఇస్తున్న వడ్డీలేని రుణాలను రూ.5 నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతగానో మేలు జరగనుంది. ఇది చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలు తీసుకునే రూ.10 లక్షల బ్యాంకు రుణాలపై వడ్డీ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి తెలిపారు.ఇవాళ ప్రజా భవన్‌లో జరిగిన మహిళ స్వయం సహాయక బృందాలకు ఇచ్చే బ్యాంకు వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణకు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, సెర్ప్



2

## కొత్త ప్రభుత్వానికి
# అడ్డుపడం

- ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామన్న డీఎంకే అధినేత
- కొత్త ప్రభుత్వం ఏర్పడటానికి అడ్డుపడబోమని స్పష్టీకరణ
- మరో ఎన్నిక లేదా రాజ్యాంగ సంక్షోభం కోరుకోవడం లేదన్న స్టాలిన్
- అన్నాడీఎంకేతో కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై వస్తున్న వదంతుల ఖండన

# 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ..

ఆర్థికంగా కుదేలైన పాకిస్థాన్

- సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం
- పెట్టుబడులు, పర్యాటకం, ఎగుమతుల రంగాలు కుదేలు
- భారత్, బంగ్లాదేశ్ వైపు మళ్లుతున్న అంతర్జాతీయ ఆర్డర్లు
- భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. మందగించిన జీడీపీ వృద్ధి

2




హైదరాబాద్ పల్స్,డెస్క్

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను 'ఆపరేషన్ సిందూర్' తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. 2025 మే నెలలో చేపట్టిన ఈ చర్య కారణంగా పెట్టుబడులు, పర్యాటకం, విమానయానం,

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..

- బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం
- తమ కార్యకర్తల సహనం పరీక్షించవద్దన్న బండి సంజయ్
- దాడులు, దౌర్జన్యాలు తమ సంస్కృతి కాదన్న బండి సంజయ్

2



# దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

- కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్
- ప్రజాస్వామ్యంపై దాడ అన్న హరీశ్ రావు



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది

# ఆ ఖర్చు తగ్గితేనే గరిష్ఠ ప్రయోజనం

జిల్లా కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశం

- రవాణా వ్యయం తగ్గితేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందన్న సీఎం
- లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు వస్తున్నాయని వెల్లడి
- ఎల్ నినో ప్రభావంపై కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచన
- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంకేతాలు
- పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ పెంచాలని ఆదేశం

2



# ‘ఆపరేషన్ సిందూర్’ దెబ్బ..

మొదటి పేజీ తరువాయి

ఎగుమతుల రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని గ్రీస్‌కు చెందిన ‘గ్రీస్ సిటీ టైమ్స్’ అనే మీడియా సంస్థ తన నివేదికలో వెల్లడించింది. ఈ ఆపరేషన్ కారణంగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగించి, ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక పునాదులు మరింత క్షీణించాయని నివేదిక విశ్లేషించింది. అధిక అప్పులు, విదేశీ మారకద్రవ్య నిల్వల కొరత, అంతర్జాతీయ సహాయంపై ఆధారపడటం వంటి సమస్యలతో ఇప్పటికే సతమతమవుతున్న పాక్ ఆర్థిక వ్యవస్థపై ‘ఆపరేషన్ సిందూర్’ మరింత భారాన్ని మోపింది. గత మూడేళ్లుగా ఆ దేశ జీడీపీ వృద్ధి సగటున 3 శాతం వద్దే స్తబ్దుగా ఉందని, పారిశ్రామిక ప్రగతి మందగించిందని నివేదిక గుర్తుచేసింది. ఈ సైనిక చర్యతో దేశంలో అనిశ్చితి పెరిగి, పెట్టుబడిదారులు వెనక్కి తగ్గారు. దీంతో వారు ‘వేచి చూసే ధోరణి’ అవలంబించగా.. బీమా, రుణ వ్యయాలు పెరిగాయి. ఈ సైనిక చర్య ప్రత్యక్ష ప్రభావం పర్యాటక రంగంపై పడింది. అంతర్జాతీయ పర్యాటకులు తమ పర్యటనలను రద్దు చేసుకోవడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, టూర్ ఆపరేటర్లు, పర్యాటకంపై ఆధారపడిన స్థానిక వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. మరోవైపు, విమానయాన రంగం కూడా తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. విమాన సర్వీసులకు అంతరాయం కలగడంతో ఎయిర్‌లైన్స్‌తో పాటు ఎగుమతిదారులు, దిగుమతిదారులు, ప్రయాణికులపై వ్యయభారం పెరిగింది. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, త్వరగా పాడైపోయే వస్తువుల ఎగుమతులు ఆలస్యం కావడంతో వాణిజ్య రంగం దెబ్బతింది. ఈ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ కొనుగోలుదారులు పాకిస్థాన్‌కు బదులుగా బంగ్లాదేశ్, వియత్నాం, భారత్ వంటి దేశాల నుంచి వస్తువులను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని నివేదిక పేర్కొంది. ‘ఆపరేషన్ సిందూర్’ కారణంగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కూడా ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. 2025లో 4.5 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2026లో 7.2 శాతానికి, 2027 నాటికి 8.4 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా వేసింది. మొత్తంమీద, ఈ సైనిక చర్య పాకిస్థాన్‌కు కోలుకోలేని

# పక్కా ప్లాన్ తో నాపై హత్యాయత్నం

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ శ్రేణులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. ఈ దాడి అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... తనను పక్కా ప్లాన్ తో హత్య చేసేందుకు యత్నించారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇద్దరూ కుమ్మక్కయ్యారని కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. తనపై జరిగిన దాడి వెనుక వీరిద్దరి వ్యూహం ఉందని, ఈ ఘటనతో వారిద్దరూ ఒక్కటేనని తేలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. తనపై ముందే రెక్కీ నిర్వహించారని, చంపే అవకాశం ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు కర్రలు, కత్తులు, పెట్రో బాంబులతో తనపై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఒక శాసనసభ్యుడికే రక్షణ లేని పరిస్థితి కరీంనగర్‌లో ఉంటే, సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. పట్టణంలో గన్ కల్చర్‌ను ప్రోత్సహించడం సరికాదని, దొంగతనాలను ప్రశ్నించినందుకే తనను టార్గెట్ చేశారని పేర్కొన్నారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని చెప్పడమే తాను చేసిన తప్పా? అని ఆయన ప్రశ్నించారు. తాను రెచ్చగొట్టానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు

# దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

మొదటి పేజీ తరువాయి

అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను ‘ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి’గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాడ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి..

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద జరిగిన దాడి ఘటనపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు మితిమీరిన అహంకారంతో ప్రవర్తిస్తున్నారని, తమ కార్యకర్తలకు కూడా సహనం ఉంటుందని, కానీ ఆ సహనాన్ని పిరికితనంగా భావించవద్దని హెచ్చరించారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని అన్నారు. దాడులు చేయడం, దౌర్జన్యాలకు దిగడం తమ సంస్కృతి కాదని అన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు తమ సహనాన్ని పరీక్షించవద్దని బండి సంజయ్ అన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతల నీతి వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. పదేళ్లలో ఆ పార్టీ చేసిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలన రజాకార్లను తలపించిందని ఆరోపించారు. దాడుల సంస్కృతిని ఆ పార్టీయే ఆరంభించిందని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన ప్రజాసంగ్రామయాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని అన్నారు. నాడు పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. మహిళా కార్యకర్తలపై కూడా దాడులు చేశారని ధ్వజమెత్తారు. గతంలో చేసిన దాడులను మరిచిపోయి ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ అన్నారు.

# విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై గవర్నర్ బ్రేక్!

మొదటి పేజీ తరువాయి

విజయ్‌తో భేటీ అయిన గవర్నర్, ఆయన ప్రతిపాదనను తిరస్కరించిన విషయం తెలిసిందే.

**చిక్కుముడిగా మారిన సమీకరణాలు**

తమిళనాడు అసెంబ్లీలో టీవీకేకు 108 సీట్లు ఉన్నాయి. మెజారిటీ మార్కును అందుకోవాలంటే మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. కాంగ్రెస్ పార్టీకి ఉన్న 5 సీట్లతో పాటు, లెఫ్ట్ పార్టీల 4 సీట్లు, వీసీకే (2 సీట్లు), పీఎంకే (4 సీట్లు) వంటి చిన్న పార్టీల మద్దతుతో సులభంగా గట్టెక్కవచ్చని విజయ్ భావిస్తున్నారు. ఈ కూటమితో కలిపి మొత్తం బలం 123కి చేరుతుంది. తాను రెండు చోట్ల గెలవడంతో ఒక స్థానానికి రాజీనామా చేస్తే బలం 122 అవుతుంది. ఫ్లోర్ టెస్ట్‌కు తాను సిద్ధమని విజయ్ గవర్నర్‌కు చెప్పినట్లు ఎన్డీటీవీ వర్గాలు తెలిపాయి. అయితే, ఈ కూటమి ఏర్పాటు అంత సులభంగా కనిపించడం లేదు. వీసీకే పార్టీ, విజయ్ రాజకీయ ప్రత్యర్థిగా భావించే డీఎంకే కూటమిలో ఉంది. అలాగే పీఎంకే, విజయ్ సైద్ధాంతిక శత్రువైన బీజేపీతో పొత్తులో ఉంది. ఈ రెండు పార్టీలు తమ ప్రస్తుత కూటముల నుంచి బయటకు వస్తేనే విజయ్‌కు మద్దతు ఇవ్వగలవు. బీజేపీ వంటి మతతత్వ శక్తులతో ఎలాంటి సంబంధం పెట్టుకోకూడదనే షరతుతో కాంగ్రెస్ మద్దతు ఇస్తామని ప్రకటించింది. ఈ క్లిష్టమైన సమీకరణాల వల్లే గవర్నర్ సంతృప్తి చెందడం లేదని తెలుస్తోంది.

**తెరపైకి అన్నాడీఎంకే.. రిసార్ట్ రాజకీయాలు**

మరోవైపు అన్నాడీఎంకేతో టీవీకే పొత్తు పెట్టుకుంటుందనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారంలో విజయ్ డీఎంకే, బీజేపీలను లక్ష్యంగా చేసుకున్నారు కానీ, అన్నాడీఎంకేపై పెద్దగా విమర్శలు చేయలేదు. దీంతో ఆ పార్టీలోని ఒక వర్గం విజయ్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సుమారు డజనుకు పైగా అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు పుదుచ్చేరిలోని ఓ రిసార్టుకు తరలివెళ్లినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను అన్నాడీఎంకే సీనియర్ నేతలు సీవీ షణ్ముగం, కేపీ మునుస్వామి ఖండించారు. విజయ్‌తో పొత్తు ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏ కూటమీ కొలిక్కి రాకపోతే, కొత్తగా ఎన్నికైన అసెంబ్లీని సస్పెండ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని గవర్నర్ సిఫార్సు చేసే ప్రమాదం కూడా ఉంది. అదే జరిగితే తమిళనాడులో మళ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో విజయ్ తన పార్టీకి చెందిన 107 మంది ఎమ్మెల్యేలను చెన్నైకి సమీపంలోని మామల్లపురం రిసార్టుకు తరలించారు. రాజకీయాల్లో కొత్త అయినప్పటికీ, విజయ్ ఎంతో అనుభవంతో నిబంధనలకు అనుగుణంగానే పావులు కదుపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జైశ్రీరామ్ అంటే కొండంత బలం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు ‘జైశ్రీరామ్’ అన్నారని, మరి తన కేబినెట్ మంత్రికి దానిని నేర్పించలేదా అని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ‘జైశ్రీరామ్’ అంటే పైనుంచి డబ్బులు రాలుతాయా అని ప్రశ్నించిన మంత్రి కొండా సురేఖపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి అంటే దేవుడికి అనుకూలంగా ఉండాలని, కానీ కొండా సురేఖ మాత్రం భిన్నంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కొండా సురేఖ ఏ శాఖకు మంత్రో గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జైశ్రీరామ్ అంటే కొండంత బలం వస్తుందని, కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి ఊడిపోతుందని ముఖ్యమంత్రి ఆమెకు చెప్పాలని సూచించారు. కొండా సురేఖ ఆ వ్యాఖ్యలు చేసినందుకు ఏం చర్యలు తీసుకున్నారని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. తెలంగాణలో దేవాదాయ శాఖ భూముల కబ్జాలపై ఆమె దృష్టి సారించాలని కోరారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో దేవుడి భూములను మజ్లిస్ పార్టీ నాయకులు కబ్జాలు చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు ఆ పార్టీ నేతలతో కుమ్మక్కై కమీషన్లు తీసుకుంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ నేతలు ఇచ్చే కమీషన్ల మీదనే మంత్రికి ధ్యాస ఉన్నట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడి నామాన్ని ఎదిరించాలనుకున్న వారు గాల్లో కొట్టుకుపోతారని హెచ్చరించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆమెను పిలిపించి రాజీనామా చేయించాలని, లేకపోతే కేసీఆర్ లాగే మునిగిపోతారని హెచ్చరించారు

# రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు

మొదటి పేజీ తరువాయి

సీపీఓ దివ్య దేవరాజన్, బ్యాంకర్లు, స్త్రీ నిధి డిప్యూటీ ఎండీ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2025–26 ఆర్థిక ఏడాదిలో మహిళా సంఘాల సభ్యులకు రూ. 25,228.89 కోట్లు బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మహిళా సంఘాల రుణాల వడ్డీల కోసం మరో రూ. 2,500 కోట్లను ఎక్కువగా కేటాయిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. ‘మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి’ అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని సీతక్క పేర్కొన్నారు. మహిళలు పేదరికం నుంచి బయట పడినప్పుడే అభివృద్ధి పరిపూర్ణం అవుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని పది వేల రుణం కూడా లభించలేదని ఇప్పుడు ఆ మహిళలకు బ్యాంకులు లక్షలాది రూపాయలు అందిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని మంత్రి తెలిపారు. పంట కొనుగోలు కేంద్రాల్లో 40 శాతం కేంద్రాలను మహిళా సంఘాలకే అప్పగించామని ప్రకటించారు. మంత్రి సీతక్క తన జీవిత అనుభవాన్ని ప్రస్తావిస్తూ పేదరికం వల్లే తాను మావోయిస్టుల్లో చేరానని, వడ్డీ వ్యాపారుల దోపిడీకి సామాన్యులు నష్టపోవడం చూసి తుపాకి పట్టినట్లు భావోద్వేగానికి గురయ్యారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాలన్న సంకల్పంతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. రుణాలు తిరిగి చెల్లింపుల విషయంలో మహిళా సంఘాలు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నాయని మంత్రి అభినందించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్?పీఏ సాధించడం చారిత్రాత్మకం అని అన్ని జిల్లాలు నిర్మల్ తరహాలో వందశాతం రీపేమెంట్ సాధించాలని ఆకాంక్షించారు. బ్యాంకులకు ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తుందని, పూర్తిస్థాయి రీపేమెంట్ బాధ్యత తమదేనని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ చారిత్రక నిర్ణయంతో మహిళా సంఘాలు ఆనందం వ్యక్తం చేశాయి.

# కొత్త ప్రభుత్వానికి అడ్డుపడం

మొదటి పేజీ తరువాయి

తమిళనాడులో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కొత్త పార్టీ అధికారంలోకి రావాలన్న ప్రజల తీర్పును తమ పార్టీ గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు డీఎంకే ఏ విధంగానూ అడ్డుపడబోదని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరోసారి ఎన్నికలు రావడం గానీ, రాజ్యాంగ సంక్షోభం తలెత్తడం గానీ తాము కోరుకోవడం లేదని స్టాలిన్ అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే నడుచుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అన్నాడీఎంకేతో కలిసి డీఎంకే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుపుతోందంటూ వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, వారి అభీష్టాన్ని శిరసావహిస్తామని స్టాలిన్ పేర్కొనడంతో రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఊహాగానాలకు తెరపడినట్లయింది.

# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

మొదటి పేజీ తరువాయి

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. నేను వారిలా ఏసీ గదిలో కూర్చుని మాట్లాడటం లేదని విమర్శించారు. రైతుల మధ్య నిల్చుని, వారి గోడు విని మాట్లాడుతున్నానని అన్నారు. కల్లాలలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తేమ పరీక్షకు పదిరోజులు, గోనె సంచులకు వారం రోజులు, కాంటా (తూకం) పెట్టడానికి మరో వారం రోజులు పడుతుందని ఆరోపించారు. మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి నాలుగైదు బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని హరీశ్ రావు అన్నారు. చౌటుప్పల్ మార్కెట్‌లో వర్షం పడితే కనుక వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తరుగు పెడితే తోలు తీస్తామని గతంలో సీఎం చెప్పారని, ఇప్పుడు బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

# బిల్లులు సకాలంలో విడుదల చేయాలి

మొదటి పేజీ తరువాయి

వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.

హౌసింగ్, రెవెన్యూ అంశాలపై

లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్‌ను నియమించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు దానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు, నిజమైన భూ యాజమానులకు చట్టపరంగా హక్కులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు.

అక్రమాలకు తావులేకుండా

ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎక్కువ అధికారాలను కలెక్టర్లకే ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులకే ఫలాలు దక్కేలా చూడాలని ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూవివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త రిజిస్ట్రేషన్ ఆఫీసు, నల్గొండ అర్బన్, రూరల్ ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా మంత్రి పొంగులేటి దానికి అంగీకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఖర్చు తగ్గితేనే గరిష్ఠ ప్రయోజనం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తేనే ఆంధ్రప్రదేశ్‌కు గరిష్ఠ ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలోని సచివాలయంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లోని పది సూత్రాలపై సమీక్ష జరిపి, పలు అంశాలపై కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం రైలు మార్గంలో కిలోమీటరుకు రూ. 1.83 ఖర్చవుతుండగా, రోడ్డు మార్గంలో ఇది రూ. 3.40గా ఉందని చంద్రబాబు వివరించారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారానే అభివృద్ధిని మరింత వేగవంతం చేయగలమని తెలిపారు. పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ తప్పనిసరిగా పెరగాలన్నారు. రాష్ట్రానికి రూ. లక్ష కోట్లకు పైగా విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు, రూ. 64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు వస్తున్నాయని వెల్లడించారు. మరో రూ. 2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయని చెప్పారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలను (ఆర్వోబీ) యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, కలెక్టర్లు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. వర్షాధార, మెట్ట, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు సిద్ధం చేయాలని, పశువుల దాణాకు కొరత రాకుండా చూడాలని ఆదేశించారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ఆయన సంకేతాలిచ్చారు. గ్రీన్ కవర్ పెంచాలని అటవీ శాఖను ఆదేశించిన సీఎం, స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ, రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు.

### ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు

# అనుమతులు తప్పనిసరి : జిల్లా కలెక్టర్ అంకిత్

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ (పీసీపీ ఎన్ డీటీ) చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్‌ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు. అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46




దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, , పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ఎన్జీవో ప్రోగ్రామ్ ఆఫీసర్ సంజీవరావు, డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగలక్ష్మి, బేబీ హెల్త్ ఎడ్యుకేటర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యవసాయంలో నూతన అధ్యాయం

**సిరోల్‌లో ఆకట్టుకున్న వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07 :**
సిరోల్ మండలంలో కొనసాగుతున్న రైతు వారోత్సవాలు వ్యవసాయ రంగంలో కొత్త మార్పులకు వేదికగా మారుతున్నాయి. గురువారం రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే లక్ష్యంతో గురువారం రైతు వేదిక వద్ద వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అధికారి చాయరాజ్, విద్యుత్ శాఖ అధికారి సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు రైతులు, మహిళా రైతులు హాజరై ఆసక్తిగా వీక్షించారు. పంటలపై ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేసే అత్యాధునిక డ్రోన్‌ను అధికారులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. తక్కువ సమయంలో ఎక్కువ భూమిలో సమర్థవంతంగా పిచికారీ చేయగల సామర్థ్యం డ్రోన్‌కు ఉందని వివరించారు. సాధారణ పద్ధతులతో గంటల సమయం పట్టే పనిని డ్రోన్ ద్వారా కేవలం ఎనిమిది నుంచి పది నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చని తెలిపారు. దీంతో సమయం ఆదా కావడంతో పాటు మందుల వినియోగం కూడా గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో కూలీల కొరత పెద్ద సమస్యగా మారుతున్న నేపథ్యంలో డ్రోన్ సాంకేతికత రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. పురుగుమందుల పిచికారీ సమయంలో రైతులు నేరుగా రసాయనాల ప్రభావానికి గురికాకుండా సురక్షితంగా వ్యవసాయం చేయవచ్చని చెప్పారు. సమానంగా మందులు పిచికారీ కావడం వల్ల పంటల ఆరోగ్యం మెరుగుపడి దిగుబడులు పెరిగే అవకాశముందని నిపుణులు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా వ్యవసాయంలో సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు కొత్త పద్ధతులను స్వీకరించడం ద్వారా ఖర్చులు తగ్గించుకొని అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో డ్రోన్




సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లి సుధాకర్ రెడ్డి, కంపల్లి సర్పంచ్ ఎల్లమ్మ, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, తహసీల్దార్ పున్నం చందర్, మండల అభివృద్ధి అధికారి ఘౌస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. రైతులు డ్రోన్ పనితీరుపై సందేహాలు అడిగి తెలుసుకోగా, అధికారులు సమగ్ర వివరాలు అందించారు.

# మీడియా స్వేచ్ఛకు మద్దతుగా కురవిలో జర్నలిస్టుల నిరసన

**సహదేవ్‌పై ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్**

**నల్ల బ్యాడ్జీలతో ఆందోళన**

**హైదరాబాద్ పల్స్, మే 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
కురవి మండలం మండల కేంద్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న వ్యక్తిగత దాడులు, తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ గురువారం స్థానిక మీడియా ప్రతినిధులు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ సెంటర్ నిరసన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొని, సీనియర్ జర్నలిస్టు సహదేవ్‌పై కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వీరన్న చేసిన ఆరోపణలను తీవ్రంగా వ్యతిరేకించారు. జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా బాధ్యత వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడమేనని తెలిపారు. రాజకీయ పరిణామాలు, ప్రజల్లో జరుగుతున్న చర్చలను వార్తల రూపంలో ప్రచురించడం జర్నలిజం ధర్మమని పేర్కొన్నారు. అలాంటి వార్తలను వక్రీకరించి జర్నలిస్టులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మీడియా స్వేచ్ఛను దెబ్బతీసే చర్య అని మండిపడ్డారు. మే 5న కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి డాక్టర్ వీరన్న ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఘటన రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో "జనం వాయిస్" పత్రికలో వచ్చిన కథనాన్ని తప్పుగా అర్థం చేసుకుని, జర్నలిస్టు సహదేవ్‌పై సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం అన్యాయమని జర్నలిస్టులు పేర్కొన్నారు. వార్త రాసినందుకు జర్నలిస్టులను టార్గెట్ చేయడం సరైంది కాదు. మీడియాపై ఒత్తిడి తీసుకురావాలనే ప్రయత్నాలను జర్నలిస్టు సంఘాలు తిప్పికొడతాయి" అని వారు హెచ్చరించారు. డాక్టర్ వీరన్న వెంటనే



సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. మీడియా గౌరవం, స్వేచ్ఛ పరిరక్షణ కోసం తాము ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మంద ప్రకాష్, మడ్డి వీరన్న, సక్రం యువరాజ్, నాగేశ్వరరావు, రోశయ్య, బానోత్ దేవేందర్ నాయక్, గణేష్, రంజీత్, బత్తిని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు..

**జహీరాబాద్ హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07 :**
జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణంలోని 5వ, వార్డులో గురువారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కోహిర్ మున్సిపాల్ చైర్మన్ ఎం. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరాశ్రయులకు శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తున్నామని, అర్హులందరికీ ఇళ్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ. హన్నాన్ జావీద్, కోహిర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్

**మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్..**
**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న చైర్మన్,**
**వైస్ చైర్మన్ ఎండీ.హన్నాన్ జావీద్.**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ. శంషేర్ అలీ**



## రాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, నారాయణ ఖేడ్ :**
సంగారెడ్డి జిల్లా మనూరు మండలం రాయి పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఎండలు ఎక్కువ ఉన్నందు వలన ప్రతి ఒక్కరు తగిన సమయంలో వచ్చి పనిచేయడం అయిపోగానే చెట్ల నీడలలో ఉండాలని తెలియజేయడం జరిగింది. వర్క్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కళావతి తెలియజేశారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
గురువారం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లపై ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే గురువారం గోడౌన్‌ను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి, కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థలను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. అనుమతి లేని వ్యక్తులను గోడౌన్ పరిసరాల్లోకి అనుమతించరాదని భద్రతా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,ఎన్నికల సూపరింటెండెంట్ రంగప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## బెంగాల్‌లో బీజేపీ నేత సువేందు అధికారి పీఏ దారుణ హత్య.. అభిషేక్ బెనర్జీ పనేనా?



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, సెంట్రల్ డెస్క్ :**
అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత టీఎంసీ, కమలం పార్టీ కార్యకర్తలపై వరుగా దాడులు జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి కోల్‌కతాలో ఏకంగా జేసీబీలతో టీఎంసీ కార్యాలయాన్ని బీజేపీ జెండాలు ఉన్న వ్యక్తులు కూల్చివేశారు. తాజాగా రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ముందు వరుసలో సువేందు అధికారి పీఏ హత్యకు గురవడం విశేషం. కాగా, విషయం తెలుసుకున్న పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించాయి. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. రథ్ హత్య ఘటనపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన సువేందు అధికారి.. మమతా బెనర్జీ అల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీపై సంచలన ఆరోపణలు చేశారు. హత్య వెనుక అతని ప్రమేయం ఉందన్నారు. పక్కా ప్లాన్‌తోనే తన పీఏను హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిటీఎంసీ కూడా రథ్ హత్యను ఖండించింది. లి ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని స్పష్టం చేసింది. ఆ హత్యతో తమకు సంబంధం లేదని తెలిపింది. దోషులెవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా హింస జరగడం దురదృష్టకరని తెలిపింది. చంద్రనాథ్ హత్యపై సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేసింది. మరోవైపు బెంగాల్‌లో హింస చెలరేగడంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా వరుసగా దాడులు, హత్యలు జరగడం ఏంటని ప్రశ్నించింది. బెంగాల్ పోలీసు శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతలు అతుపు తప్పకుండా చూడాలని ఆదేశించింది. ఘటనలపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ డీజీపీకి ఆదేశాలు జారీచేసింది.

# కల్లుగీత కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బూడిద యాదగిరి గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి జారి పడి తీవ్ర గాయాలు కాగా నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పరమర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# నరేంద్ర మోడి సభను విజయవంతం చేయాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఈనెల 10వ తేదీన జరుగబొయే జనసగ్రహ సభకు ప్రధాని నరేంద్ర మోడి రాబోతున్నారని, మండలంలోని ప్రతి బూత్ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ గురువారం కోరారు. రాజపేట గెస్ట్ హౌస్ లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు, కాయితీ బాలిరెడ్డి, గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శీను, మెందు భగవాన్ రెడ్డి, సాధనబోయిన శంకర్, అంకతి భాస్కర్, పారుపల్లి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విపత్తుల నిర్వహణలో ప్రతి శాఖ కీలక పాత్ర పోషించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, సంగారెడ్డి ప్రతినిధి:**
జిల్లాలో పరిశ్రమల ప్రమాదాలు, వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు వంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి మాక్ విన్యాసాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విపత్తులు సంభవించిన సమయంలో అధికారులు సమన్వయంతో వేగంగా స్పందించి ప్రజలకు తక్షణ సహాయం అందించేలా అన్ని శాఖలు ముందుగానే సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా మాక్ విన్యాసాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి శాఖ తమ బాధ్యతలను స్పష్టంగా తెలుసుకుని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ప్రాంతాలు అధికంగా ఉన్నందున ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదాల సమయంలో పాటించాల్సిన విధానాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజలకు తక్షణ సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు అందించేందుకు అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని పేర్కొన్నారు. భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేసి ప్రమాదాలను ముందుగానే నివారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అగ్నిమాపక శాఖ, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రవాణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ శాఖ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొంపల్లి అధికారుల వేగవంతమైన స్పందనకు వీజీ హోమ్స్ నివాసితుల అభినందనలు



**కుత్బుల్లాపూర్, మే 07, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ కొంపల్లి వీజీ హోమ్స్ పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య, నాలా పరిసరాల్లో పెరుగుతున్న దోమల వ్యాప్తిపై నివాసితులు చేసిన వినతికి స్పందిస్తూ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కొంపల్లి డిప్యూటీ కమిషనర్ లావణ్య మేడమ్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను చర్యలకు ఆదేశించారు. దీనిలో భాగంగా ఈరోజు ఏ ఈ వనజ మేడమ్ మరియు జి హెచ్ ఎం సి ఎంటమాలజీ బృందం ప్రాంతాన్ని సందర్శించి కమ్యూనిటీలో మరియు నాలా పరిసర ప్రాంతాల్లో యాంటీ లార్వల్ స్ప్రేయింగ్, దోమల నివారణ కార్యక్రమాలు నిర్వహించారు. వీజీ హోమ్స్ నివాసితులు ప్రజారోగ్యం మరియు పారిశుద్ధ్యం విషయంలో వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న డిప్యూటీ కమిషనర్ లావణ్య మేడమ్, ఏ ఈ వనజ మేడమ్ మరియు జి హెచ్ ఎం సి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై వేగంగా స్పందించిన డీసీ లావణ్య మేడమ్, ఏ ఈ వనజ మేడమ్ మరియు జి హెచ్ ఎం సి అధికారులకు హ్యాట్సాఫ్. వీజీ హోమ్స్ నివాసితుల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఈతకు వెళ్లి నీటమునిగి ముగ్గురు యువకులు మృతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, సిద్దిపేట జిల్లా:**
ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు నీటమునిగిన మృతి చెందిన సంఘటన వర్గల్ మండలం నాచారం హల్దివాగులో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి గౌరారం ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) కలసి బుధవారం తూప్రాన్ లోని స్నేహితుని వివాహానికి హాజరైనారు. అక్కడి నుండి నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వద్ద ఉన్న హల్దీ వాగులో స్నానానికి దిగారు. వారికి ఈత



రాకపోవడంతో మొత్తం ముగ్గురు గల్లంతై నీట మునిగారు. గురువారం ఉదయం పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ మజ్జిగ పాకెట్ల పంపిణీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం పుట్టగూడెం తండాలో గురువారం రోజు ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు సర్పంచ్ మజ్జిగ పాకెట్ల పంపిణీ చెసారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంజీ నాయక్ కలిసిమాట్లాడుతూ... వేసవి కాలం దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంచి నీరు ఒకే సారీ కాకుండా కొద్ది కొద్దిగా తాగుతూ ఎక్కువ నీరు తాగాలని, ఆశ వర్కర్లు ఇచ్చే ఓఆర్ఎస్ పాకెట్లు వృధాగా పడేయకుండా గ్లాస్ నీటిలో కలిపి తాగాలన్నారు. ఎవరికైనా ప్రమాద వశాత్తు గాయాలు తగిలితే వెంటనే ప్రథమ చికిత్స చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రాజేష్, ఫిల్డ్ అసిస్టెంట్ శ్రీను, వార్డు సభ్యులు విజయ విఠల్ నాయక్, చందు నాయక్ ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అటవీ శాఖ పెద్ద తలలు

**రూ 3. 5లక్షలు లంచం తీసుకుంటు ఏసీబీ కి చిక్కిన భద్రాచలం ఎఫ్ డి ఓ, డి ఆర్ ఓ**

**ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి**
ఒక రోడ్డు వేస్తుండగా కొన్ని చెట్లు కట్ కావడం తో వాటి గురించి కేసు నమోదు చేయకుండా ఉండేందుకు భద్రాచలం అటవీ శాఖ ఎఫ్ డి ఓ సుజాత రూ పది లక్షలు డిమాండ్ చేసి గురువారం రూ 3.5 లక్షలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్పీ వై.రమేష్ ఆధ్వర్యంలో ఆమెను, చర్ల ఇంచార్జ్ డి ఆర్ ఓ కృష్ణయ్య ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. చర్ల మండలం పూసుగుప్ప ప్రాంతం లో రోడ్డు వేస్తుండగా పొరపాటున చెట్లు దెబ్బ తిన్నాయి. ఈ ఎపిసోడ్ లో ఎఫ్ డి ఓ సుజాత పది లక్షలు డిమాండ్ చేసి భద్రాచలం కార్యాలయం లో 3.5 లక్షలు లంచం తీసుకుంటు డి ఆర్ ఓ తో పాటు పట్టుబడ్డారు. గతం లో కూడా కొత్తగూడెం అటవీ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి మూడున్నర లక్షలు లంచం తీసుకుంటు పట్టుబడ్డారు. అటవీ శాఖ లో అవినీతి పేరుకుపోయింది.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఇంజ నరేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్ గురువారం పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# సంగారెడ్డి పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాహన విడిభాగాల బహిరంగ వేలం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, సంగారెడ్డి ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు వాహనాలకు వినియోగించిన కాలం చెల్లిన విడిభాగాల బహిరంగ వేలం ఈ నెల 13వ తేదీ (13-05-2026) ఉదయం 11 గంటలకు జిల్లా పోలీసు ఏఆర్ హెడ్క్వార్టర్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్. తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించే ఈ వేలం పాటలో ఆసక్తి గల వ్యక్తులు పాల్గొని వాహన విడిభాగాలను సొంతం చేసుకోవచ్చన్నారు. వేలంలో టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు ఇతర వాహన విడిభాగాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సాయి తేజ - 8179412752, నాగార్జున రెడ్డి - 9440525162 నంబర్లను సంప్రదించాలని సూచించారు

# సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హు హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న కోరికను కురుమ ఏకైక ఎమ్మెల్యేగా తాను అడగగానే కురుమ కులాన్ని గౌరవించి ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజం తరపున తమ మాటను వినిపించగా, వెంటనే స్పందించి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కురుమ అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి కొత్త నమ్మకాన్ని ఇచ్చిందన్నారు. అలాగే కురుమ సమాజానికి సేవ చేసే నాయకుడిని త్వరలోనే కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం అన్ని కులాలను సమానంగా గౌరవిస్తూ, బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కొనియాడారు. చివరిగా కురుమ సమాజం తరపున మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# గీతంలో మానవీయ, సాంఘిక శాస్త్రాల ప్రవేశాలకు

## దరఖాస్తులను ఆహ్వానిస్తున్న గీతం

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) 2026-27 విద్యా సంవత్సరానికి గాను మానవీయ, సాంఘిక శాస్త్రాలలో యూజీ, పీజీ, పీహెచ్.డీ. కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని ఆ స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.జాతీయ లేదా రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటు అయ్యే స్కోర్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, అలాగే గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా కూడా అర్హత సాధించవచ్చని ఆయన తెలియజేశారు. మూడో దశ ప్రవేశ పరీక్ష ఈనెల 17న జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మే 14వ తేదీలోగా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్ లైన్లో సమర్పించవచ్చన్నారు.యూజీ స్థాయిలో- సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జర్నలిజం అండ్ మీడియా స్టడీస్, సోషియాలజీ, సినిమాటిక్ ఆర్ట్స్ అండ్ డిజైన్లు ప్రధాన అంశం (మేజర్)గా బీ.ఏ. కోర్సును అందజేస్తున్నామని తెలిపారు. వీటిలో చేరిన విద్యార్థులకు వారు ఎంచుకున్న విభాగాలలో బలమైన పునాదిని అందించడంతో పాటు, వారి విశ్లేషణాత్మక, సృజనాత్మక, భావ ప్రకటనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా ఆయా కోర్సులను రూపొందించామని తెలిపారు. లిబరల్ ఎడ్యుకేషన్ లో భాగంగా, విద్యార్థుల ఆసక్తి, ఆశయాల ఆధారంగా 600కు పైగా సబ్జెక్టుల కలయికలను ఎంచుకోవచ్చన్నారు. వీజీ స్థాయిలో- అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషులలో ఎం.ఏ. కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ఇవి ఉన్నతమైన సైద్ధాంతిక పరిజ్ఞానం, పరిశోధనా సామర్థ్యాలు, ఆచరణాత్మక అనువర్తనాలపై దృష్టి పెడతాయన్నారు.ఇక డాక్టోరల్ కోర్సులలో- అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, పొలిటికల్ సైన్స్, సోషియాలజీలలో పీహెచ్.డీ. కోర్సులు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ రంగాలలో ఉన్నత-నాణ్యత గల పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడమే వీటి లక్ష్యమన్నారు.విద్యతో పాటు క్రీడలు, ఇతరత్రా కార్యకలాపాలు, సామాజిక పరస్పర చర్యలతో అనుసంధానించడం ద్వారా సంపూర్ణ విద్యకు జీఎస్ హెచ్ఎస్ ప్రాధాన్యత ఇస్తోందని డాక్టర్ శామ్యూల్ వివరించారు. అత్యాధునిక బోధనా ప్రయోగశాలలు, విస్తృతమైన ఇంటర్న్‌షిప్ అనుభవం, పరిశోధనపై దృష్టి సారించే అధ్యాపక బృందం సమగ్రమైన బోధనను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. విద్యాపరమైన విజయాలకు అతీతంగా విద్యార్థులను




తీర్చిదిద్ది, విజ్ఞానవంతమైన దృక్పథాలు, విమర్శనాత్మక ఆలోచనల ద్వారా సమాజానికి అర్థవంతంగా దోహదపడేలా వారికి సాధికారత కల్పించడానికి గీతం కట్టుబడి ఉందన్నారు.గీతంలోని దాదాపు 33 శాతం మంది విద్యార్థులు ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలు పొందుతున్నారని, వీటిలో బోధనా రుసుము, భోజనం, వసతి ఖర్చులతో సహా పూర్తి మినహాయింపులున్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకుని, మే 17న జరిగే ప్రవేశ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతరత్రా సమాచారం కోసం ఙఙ.ప్రఖ్ఖఎ.వసబ ను సందర్శించాలని, లేదా 888 4984 000 ను సంప్రదించాలని సూచించారు.

## మహిళలు, బాలికలకు భరోసాగా

# నిలుస్తున్న భరోసా సేవలు: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రంలో భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్భయ ఘటన అనంతరం వర్మ కమిటీ సిఫార్సుల మేరకు పోక్సో, అత్యాచార కేసుల బాధిత మహిళలు, బాలికలకు ఒకే వేదికపై మెడికల్, లీగల్, కౌన్సిలింగ్, పరిహారం వంటి సేవలు అందించేందుకు 2016లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. గత పదేళ్లుగా భరోసా కేంద్రం బాధితులకు ఫిర్యాదు నమోదు నుంచి కోర్టు తీర్పు వచ్చే వరకు అండగా నిలుస్తూ సేవలు అందిస్తోందన్నారు. శిక్షణ పొందిన భరోసా సిబ్బంది బాధితుల్లో ధైర్యం నింపుతూ సత్వర న్యాయం అందేలా పనిచేస్తున్నారని కొనియాడారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ పోక్సో, అత్యాచార కేసుల బాధితులు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, సమాచారం అందిన వెంటనే భరోసా సిబ్బంది అన్ని సేవలు అందిస్తారని తెలిపారు. మహిళలపై నేరాల నియంత్రణ కోసం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రం ఇప్పటివరకు 688 పోక్సో కేసులు, 85 అత్యాచార కేసులు, 162 కిడ్నాప్ కేసులు కలిపి మొత్తం 935 కేసుల్లో సేవలు అందించింది. అలాగే 175 అవగాహన కార్యక్రమాలు, 249 హోమ్ విజిట్స్, 531 వైద్య పరీక్షలు నిర్వహించగా, 468 మంది బాధితులకు





రూ.1.83 కోట్లకు పైగా పరిహారం అందజేసింది. కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, ఎస్ఐ పూలబాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ రాజ్ సేన మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తోంది

### కుమే పార్వతి మహిళా అధ్యక్షురాలు

**కుత్బుల్లాపూర్, మే 07, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** కుత్బుల్లాపూర్ మహిళా సాధికారత, సామాజిక అభివృద్ధి దిశగా ఒక కీలక అడుగు వేస్తూ, భీమ్ రాజ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కాంబ్లే రాజేష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గజలారామారం, 126వ డివిజన్‌కు కుమే పార్వతిని మహిళా అధ్యక్షురాలిగా అధికారికంగా నియమించారు.గజలారామారంలోని ఎన్టీఆర్ నగర్ నివాసి అయిన కుమే పార్వతి, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధత, సమాజంలో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి అంకితభావం చూపినందుకు గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కాంబ్లే రాజేష్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బలమైన మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడానికి భీమ్ రాజ్ సేన కట్టుబడి ఉందని, ప్రజలకు సేవ చేయడంలో నియోజకవర్గం అంతటా మహిళా సాధికారత కల్పించడంలో కుమే పార్వతి కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువజన సభ్యులు మరియు స్థానిక నివాసితులు ఈ నియామకాన్ని స్వాగతించి, ఆమె విజయవంతమైన నాయకత్వ ప్రస్థానానికి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ నియామకం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భీమ్ రాజ్




సేన సంస్థాగత కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుందని, అలాగే సామాజిక మరియు ప్రజా సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తుందని ఆశిస్తున్నాము.

# మీడియాపై దాడులు సహించం..

## సహదేవ్‌కు జిల్లావ్యాప్తంగా మద్దతు వెల్లువ

### జర్నలిస్టు సహదేవ్ కు మద్దతు తెలిపిన కొప్పుల సతీష్

**హైదరాబాద్ పల్స్, మే 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** కురవి మండలంలో సీనియర్ జర్నలిస్టు సహదేవ్‌పై వచ్చిన ఆరోపణల వ్యవహారం రోజురోజుకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంటోంది. వార్తా కథనాన్ని ఆధారంగా చేసుకుని జర్నలిస్టుపై వ్యక్తిగత ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం జిల్లాలోని పలువురు మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాలు సంఘీభావం ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే కురవి మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయగా, తాజాగా డోర్నకల్ ప్రెస్ క్లబ్ సతీష్, కూడా ఈ ఘటనపై స్పందిస్తూ జర్నలిస్టు సహదేవ్‌కు పూర్తి మద్దతు ప్రకటించింది. డోర్నకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొప్పుల సతీష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో జరుగుతున్న చర్చలు, రాజకీయ పరిణామాలు, నాయకుల కార్యక్రమాలపై వార్తలు ప్రచురించడం జర్నలిస్టుల బాధ్యత అని, దానిని వ్యక్తిగత కక్షలతో ముడిపెట్టి ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. మే 5న కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి డాక్టర్ వీరన్న ప్రత్యేక పూజల్లో పాల్గొనడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో వ్యక్తమైన అనుమానాలు, రాజకీయ విశ్లేషణలను ఆధారంగా చేసుకుని "జనం వాయిస్" పత్రికలో కథనం ప్రచురితమైంది. అయితే ఆ వార్తను వక్రీకరించి జర్నలిస్టు సహదేవ్‌పై డబ్బులు అడిగాడంటూ సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం అనైతికమని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వార్త రాసినందుకు జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలను జర్నలిస్టు సమాజం ఎప్పటికీ సహించదు" అని కొప్పుల సతీష్ స్పష్టం చేశారు. జర్నలిస్టులపై తప్పుడు ప్రచారం, వ్యక్తిగత విమర్శలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆ ం దో ళ న లు చేపడతామని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో డాక్టర్ వీరన్న వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని జర్నలిస్టు సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమని, దాని గౌరవాన్ని కాపాడడం సమాజంలోని ప్రతి వర్గం బాధ్యత అని తెలిపారు..



# సిఎం రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు పాల అభిషేకం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కుర్మ కుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ గురువారం రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల చిత్రపటాలకు రాజపేట మండల కాంగ్రెస్ నాయకులు పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్, యమ్మ నాగరాజు, డాక్టర్ చింతల రవి, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రేగు సిద్ధులు, పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, రేగు శ్రీశైలం, పుల్లంగారి పోచయ్య, నర్సింలు వెంకటయ్య, పాండవుల బసవరాజ్ తదితరులు ఉన్నారు.

# సాకి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07:** చెరువుల సంరక్షణ కోసం శరవేగంగా గుర్రపుడెక్క తొలగింపు పనులను చేపడుతున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని దోషం చెరువులలోను ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో అతి త్వరలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.గుర్రపు డెక్క తొలగించడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరగడంతో పాటు చెరువుల పరిశుభ్రత మెరుగుపడటం, భూగర్భ జలాలు మట్టం పెరగడం వంటి లాభాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సపాన దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నివార్తి, ఎట్టయ్య, టప్పు కుమార్, నర్రా బిక్షపతి, వెంకటేష్, సత్తయ్య, రామ్మోహన్, ఏఈ ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ ఉత్సవాలు

### సర్పంచ్ మీనాక్షి దశరత్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలు

**హైదరాబాద్ పల్స్, మే 07, షాద్నగర్ :** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండ గ్రామపంచాయతీ మల్లాపూర్ తాండ లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ఉత్సవాలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ తమ తండాలో ప్రతి ఒక్కరి ఇంటి నుండి విరాళాలు సేకరించి ఆంజనేయ స్వామికి ఘనంగా సింధూర పూజ మరియు హోమం కార్యక్రమాలని నిర్వహించామని మరియు అన్న ప్రసాద వితరణ కూడా అందించామని ఈ సందర్భంగా తెలిపారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆనాడు ఎలా అయితే అర్జునుడికి సహాయం చేశాడో నేడు తమ గ్రామ పంచాయతీకి గ్రామ క్షేత్ర పాలకుడిలా కొలువై ఉన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తాండ నాయకులు పిల్లలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారం లేనప్పుడు ఒక మాట !
# అధికారం లోకి వచ్చాక ఒక మాట: గొంగిడి సునీత

**మూడు పంటలకు రైతు బంధు వేయాలన్న రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చాక ఒక్క పంటకు కూడా ఎందుకు వేస్తలేడు ?**

**పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి...**

**మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఈదురు గాలులకు, వడగండ్ల వానకు వరి పంట నష్టపోయిన రైతులకు, మామిడి తోటలలో కాయలు నేలరాలి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రాజపేట మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. రాజపేట మండలంలో సింగారం, జాల, బూరుగుపల్లి, కుర్రారం, బొందుగుల నర్సాపూర్ తదితర గ్రామాలలో 100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 300 రైతులు మృతి చెందినట్లు తెలిపారు. రైతులు కల్లాలలో గుండెపోటుతో చనిపోతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొనుగోలు కేంద్రాలలో రైతులనే బెదిరిస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు పంటలకు రైతుబంధు ఎగ్గొట్టినట్టు తెలిపారు. మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేతలలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కుర్రారం సర్పంచి బొడ్డు భాస్కర్, బూరుగుపల్లి సర్పంచ్ చింతల సంపత్, మాజీ సర్పంచి నాగిర్తి గోపి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజాప్రతినిధుల ఫోరమ్ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, దూది వెంకటాపురం విష్ణు, తదితరులున్నారు. కుర్రారం గ్రామంలోని రైతు వెంటపర్తి రాజిరెడ్డి మామిడి తోటలోని రాలిన మామిడి కాయలను ఆమె పరిశీలించారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కలుగుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో
# ఘనంగా ప్రతిష్ఠ హోమాలు..

**శ్రీ అభయాంజనేయ స్వామి వారికి తమలపాకు ఆకులతో ప్రత్యేక పూజలు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం విశేష పూజా కార్యక్రమాలు. శ్రీ అభయాంజనేయ స్వామి ధ్వజస్తంభ సూర్యనారాయణ మూర్తి సంతాన నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు కార్యక్రమాలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు పెరికకుల సంఘం ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు చలివేదుల రాజేశ్వర శర్మ జోషి మల్లకార్జున శర్మ బృందం నిర్వహించారు. గురువందనం, అభయాంజనేయ స్వామికి తమలపాకు ఆకులతో పూజ, దేవతా పూజలు, ప్రతిష్ఠా హోమాలు, మధ్యాహ్నం దాన్యాధివాసం సాయంత్రం ఫల పుష్పాదివాసం, శయ్యాధివాసం, నీరాజనం మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. చివరి రోజు శుక్రవారం జరిగే కార్యక్రమాలను ఆలయ అర్చకులు చలివేదుల రాజేశ్వర్ శర్మ వివరించారు. యంత్ర సహిత ధ్వజస్తంభ ప్రతిష్ఠ విగ్రహాల ప్రతిష్ఠ పూర్ణాహుతి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పూజా కార్యక్రమంలో అధ్యక్షులు



బేడిద నర్సింలు, మాజీ అధ్యక్షులు సోమసాని రాజమల్లయ్య, జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు, పెరికకుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని అందంగా అలంకరించారు.

## 22ఎ నిషేధిత జాబితా నుండి తొలగించాలని
# మంత్రి పొంగులేటి ఆదేశాలు జారీ

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడి....**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధిజ:** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన రెవెన్యూ మరియు గృహనిర్మాణ అంశాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ... గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, ఆలేరు ప్రాంతాల్లో 22ఎ కింద నిషేధిత జాబితాలో నమోదైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సుమారు 20 వేల ఇళ్లు, ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరినట్లు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సిసిఎల్ఏ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే యాదగిరిగుట్ట రిజిస్ట్రేషన్ కార్యాలయానికి నూతన భవనం మంజూరు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదేవిధంగా తుర్కపల్లి మండలానికి అదనంగా మరో 50 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరగా, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రివర్యులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇంకా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో గతంలో నిర్మించిన ఇళ్లను ఫారెస్ట్ భూములుగా గుర్తించడం వల్ల కొత్త ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు నిలిచిపోయిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే సంబంధిత భూములను ఫారెస్ట్ జాబితా నుండి తొలగించి ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పెరిగిన రేషన్ కార్డుల సంఖ్యకు అనుగుణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని కోరగా, దీనిపై కూడా మంత్రి గారు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసిన ధాన్యం రవాణాలో కూడా ఆలస్యం లేకుండా అందుబాటులో ఉన్న వాహనాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.




## చలివేంద్రంను ఏర్పాటు చెసిన తహసిల్దార్ వల్లపు ప్రదీప్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. తీవ్ర ఎండలు ఉన్న కారణంగా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే మండల ప్రజలు రైతులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన వారందరూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతూ తహసీల్దార్ ను అభినందించారు

## తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై
# మంత్రి జూపల్లి సమీక్ష



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం కొరకై ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు మ్యాపులు, ఆయకట్టు వివరాలు, నీటి సామర్థ్యం, ఎత్తు తదితర సాంకేతిక అంశాలపై ఇంజనీరింగ్ అధికారులు మంత్రికి సవివరంగా నివేదించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భూములకు సాగునీరు అందించే అవకాశాలను లోతుగా చర్చించారు. ప్రాజెక్టు పనుల పురోగతిని స్వయంగా అంచనా వేసేందుకు మంత్రి జూపల్లి శుక్రవారం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించనున్నారు. జిల్లా రైతాంగానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షలో ఎమ్మెల్సీ దండే విఠల్, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జనగణన 2027...ఇండ్ల గణనకు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిద్ధం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జనగణన-2027లో భాగంగా మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. మే 10లోగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మెటీరియల్ కిట్లు, గుర్తింపు కార్డులు అందజేయాలని, స్వీయ గణనపై విస్తృత ప్రచారం చేపట్టాలని, సీఎంఎంఎస్ పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లను నియమించి 1,689 ఇండ్ల జాబితా బ్లాక్లు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తైందని, ఆర్టీసీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్యాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక



# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు జిల్లా సన్నద్ధం

### మే 13 నుండి 21 వరకు నిర్వహణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మే 13 నుండి 21 వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ గురువారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ప్రథమ సంవత్సరం వొకేషనల్‌తో కలిపి 1,770 మంది, ద్వితీయ సంవత్సరం 697 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయి.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ నిరంతర సరఫరా, ఫర్నిచర్, మూత్రశాలలు సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అంబులెన్స్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని, ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపాలని నిర్దేశించారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు పూర్తి బందోబస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల నియామకం చేపట్టాలని తెలిపారు. సమావేశంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెబ్బెన మండలంలో కుట్టుమిషన్ శిక్షణ శిబిరం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండల కేంద్రంలో మహిళా సాధికారత సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగలతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ప్రస్తుత సమాజంలో వస్త్రధారణపై ఆసక్తి పెరగడంతో ఎంబ్రాయిడరీకి మంచి డిమాండ్ ఉందని, కుట్టుమిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని కలెక్టర్ వివరించారు.శిక్షణలో అందిన నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ పొందిన ప్రతి మహిళ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిబిరం ముగింపులో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కుసుమ విజయ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# 14 నెలల పెండింగ్ వేతనాల చెల్లింపు కోసం ఐ ఎఫ్ టి యు నిరసన

### కలెక్టర్‌కు వినతిపత్రం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఎస్ సి పోస్ట్‌మెట్రిక్, బి సి ప్రీమెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులకు గత 14 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) గురువారం జిల్లా కార్యాలయం ముందు నిరసన తెలిపింది. అనంతరం జిల్లా కలెక్టర్ కె.హరిత్‌కు వినతిపత్రం సమర్పించింది. జీతాలు రాకపోవడంతో ఈ కార్మికులు అద్దె, పిల్లల స్కూలు ఫీజులు, వైద్య ఖర్చులు, నిత్యవసరాలకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకుడు డి.బ్రహ్మానందం వివరించారు.14 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రీమెట్రిక్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఎస్సీ-బిసి హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యశ్రీ, రేవతి, కవిత మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా పెరుగుతున్న చికెన్ షాపులపై ఆందోళన

**షాపుల మధ్య 500 మీటర్ల దూరం తప్పనిసరి**
**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : చికెన్ షాప్ అసోసియేషన్ నాయకులు**



**హైదరాబాద్ పల్స్, మే 7 :** పట్టణాలు, గ్రామాల్లో నియంత్రణ లేకుండా పెరుగుతున్న చికెన్ షాపులపై వ్యాపార వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒకే ప్రాంతంలో వరుసగా చికెన్ షాపులు ప్రారంభించడం వల్ల చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వ్యాపార వ్యవస్థ దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఒక చికెన్ షాప్‌కు మరో చికెన్ షాప్‌కు కనీసం 500 మీటర్ల దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని చెంగిచెర్ల, బోడుప్పల్, బొల్లిగూడెం ప్రాంతాలకు చెందిన చికెన్ షాప్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, ఇప్పటికే పౌల్ట్రీ యాజమాన్యాలు సరైన మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. చికెన్ ధరలు, షాప్ నిర్వహణ ఖర్చులు, అద్దెలు, కార్మిక వ్యయాలు పెరగడంతో చిన్న వ్యాపారులు నిలదొక్కుకోవడం కష్టంగా మారిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకే వీధిలో లేదా సమీప ప్రాంతాల్లో అధిక సంఖ్యలో కొత్త చికెన్ షాపులు ప్రారంభించడం వల్ల వ్యాపారాల మధ్య తీవ్ర పోటీ ఏర్పడి, చివరికి అప్పుల బారిన పడే పరిస్థితులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు షాపుల మధ్య కనీస దూరం పాటించే విధంగా నిబంధనలు అమలు చేయాలని కోరారు. అలాగే, కొత్తగా చికెన్ షాపులు ప్రారంభించే వారు ముందుగా స్థానిక అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పోటీ పేరుతో ఒకరికొకరు నష్టం కలిగించే పరిస్థితులు రాకుండా పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి షాపులు ప్రారంభించే వారిపై అసోసియేషన్ కఠిన వైఖరి అవలంబిస్తుందని, అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. చికెన్ వ్యాపారం నిలదొక్కుకోవాలంటే వ్యాపారుల మధ్య ఐక్యత, సమన్వయం అత్యవసరమని అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.

# మా సహనాన్ని పరీక్షించొద్దు'.. బీఆర్ఎస్‌కు బండి సంజయ్ స్ట్రాంగ్ వార్నింగ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, మెయిన్ డెస్క్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై జరిగిన దాడి ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గురువారం రాత్రి కరీంనగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల తీరుపై నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌పై దాడి జరిగిన విషయం తనకు ఆలస్యంగా తెలిసిందని బండి సంజయ్ పేర్కొన్నారు. "దాడులు చేయడం, దౌర్జన్యాలకు దిగడం మా సంస్కృతి కాదు. అధికారం లేకపోయినా బీఆర్ఎస్ నేతలు మితిమీరిన అహంకారంతో వ్యవహరిస్తున్నారు. మా కార్యకర్తలకు కూడా సహనం ఉంటుంది.. కానీ మా సహనాన్ని పిరికితనంగా భావిస్తే ఊరుకోం'' అని ఆయన హెచ్చరించారు.ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలు చెబుతున్న నీతులు చూస్తుంటే నవ్వొస్తుందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో ఆ పార్టీ చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలన రజకార్ల పాలనను తలపించింది. నాటి దాడుల కల్చర్‌కు ఆ పార్టీయే ఆద్యుడు అని విమర్శించారు. గతంలో తాను చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకోవడానికి బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నో ఇబ్బందులు సృష్టించాయని, పదుల సంఖ్యలో కార్లను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. చివరికి మహిళా కార్యకర్తలను కూడా వదలకుండా దాడులు చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది అని దుయ్యబట్టారు. గతంలో చేసిన దాడులను మర్చిపోయి ఇప్పుడు సానుభూతి కోసం ప్రయత్నించడం హాస్యాస్పదమని బండి సంజయ్ అన్నారు. ఎవరెలా ప్రవర్తిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని, అహంకారాన్ని వీడకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తప్పవని హితవు పలికారు.

# ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌దే విజయం..

## ఆస్ట్రియన్ సైనిక నిపుణుడి సంచలన వ్యాఖ్యలు..!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07 :** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఏడాదవుతోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రియన్ చరిత్రకారుడు, యుద్ధ విశ్లేషకుడు టామ్ కూపర్ భారత చర్యలను స్పష్టమైన సైనిక విజయంగా పేర్కొన్నారు. ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఉద్రికత్త పరిస్థితుల్లో భారత్ సైనికంగా ప్రత్యర్థిని మించిపోయిందని, సమతుల్యమైన చర్యలతో బలమైన వ్యూహాత్మక సందేశాన్ని పంపిందని పేర్కొన్నారు. కూపర్ విశ్లేషణ వివరాల ప్రకారం.. ఆపరేషన్ సిందూర్ కింద భారత్ చేపట్టిన దాడులు వ్యూహాత్మకంగా ప్రభావవంతంగా నిలిచాయన్నారు.

**స్పష్టమైన సందేశం పంపింది..**

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రధాన ఉగ్రవాద కేంద్రాలపై భారత్ విజయవంతమైన ప్రతిదాడులు జరిపింది. ఇంతకు ముందు భారత్ చేరుకోలేదని భావించిన స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకొని గణనీయమైన నష్టం కలిగించిందని చెప్పారు. దీంతో పాకిస్తాన్ రక్షణాత్మక ధోరణిలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. భారత్ ఎక్కడికైనా వెళ్లి దాడి చేయగలదని, దాన్ని ఆపడం సాధ్యం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని కూపర్ పేర్కొన్నారు. ఇది భారత్ వ్యూహాత్మక ఆలోచనలో భారీ మార్పులకు సంకేతమని విశ్లేషించారు. ఈ ఘర్షణలో ఎవరు గెలిచారు అన్న ప్రశ్నకు ఆయన స్పష్టంగా భారత్‌దే విజయమని సమాధానమిచ్చారు. భారత్ దాడుల అనంతరం పాకిస్తాన్ ప్రతీకార చర్యలు చేపట్టేందుకు ప్రయత్నించింది. అమృతసర్ సహా పలు ప్రాంతాల్లో భారత వైమానిక స్థావరాలు, సైనిక కేంద్రాలు, పౌర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నప్పటికీ, ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయని కూపర్ తెలిపారు.

**పాక్ అంతర్గత పరిస్థితులపై..**

భారత్ వాయుసేన, రక్షణ వ్యవస్థలు పాకిస్తాన్ ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులు, డ్రోన్లలో 95-98 శాతం వరకు విజయవంతంగా తిప్పికొట్టాయని ఆయన చెప్పారు. పాకిస్తాన్ అంతర్గత పరిస్థితులపై సైతం కూపర్ స్పందించారు. అక్కడ సైన్యం తమ ప్రాధాన్యతను నిలబెట్టుకునేందుకు ప్రభుత్వానికి తాము కీలకమని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. దేశీయ రాజకీయాల్లో సైనిక శక్తి ప్రతిష్ఠను నిలబెట్టుకోవడం ముఖ్యాంశంగా మారిందని అభిప్రాయపడ్డారు. ఇక చైనా పాత్రపై మాట్లాడుతూ పాక్ తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు చైనా మేడ్ యుద్ధవిమానాలు, క్షిపణులపై ఆధారపడుతున్నప్పటికీ, అవి దీర్ఘకాలిక పరిష్కారం కాదన్నారు. ఆర్థిక ఒత్తిడిలో ఉన్న పాకిస్తాన్ భారీ రక్షణ కొనుగోళ్లను దీర్ఘకాలం కొనసాగించడం కష్టమని తెలిపారు. భారీ పెట్టుబడి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ మరణించిన కామ్రేడ్ వగ్గు మల్లన్న

**ప్రజా ఉద్యమాలలో, పోరాట దారుల్లో ఎర్ర జండా రెపరెపలల్లో మనకు కనిపిస్తాడు, పోరాట పటిమై వినిపిస్తాడు**
**ఆర్.జనార్ధన్,జిల్లా కార్యదర్శి. సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ**



దోపిడీ, పీడనలకు గురవుతున్న పేదలు, కష్టజీవులు, కార్మికులు, రైతాంగం, మొత్తం శ్రామిక వర్గం విముక్తి కోసం సాగిన పోరాటంలో పాల్గొని మరణించిన కామ్రేడ్ వగ్గు మల్లయ్య(మల్లన్న) ప్రజా ఉద్యమాలలో, పోరాట దారుల్లో, ఎగిరే ఎర్రని జండా రెపరెపలల్లో మనకు కనిపిస్తాడు, పోరాట పటిమై వినిపిస్తాడని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకుడు కామ్రేడ్ వగ్గు మల్లన్న సంతాప సభ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. సంతాప సభ కు పార్టీ జిల్లా నాయకుడు కామ్రేడ్ బేజాడి కుమార్ అధ్యక్షత వహించాడు. కామ్రేడ్ మల్లన్న స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ, కామ్రేడ్ వగ్గు మల్లన్న సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికి సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీలో సాహసోపేతమైన పాత్రను పోషించాడని, అణగారిన వర్గాల ప్రజలకు అన్ని విధాల స్వేచ్ఛ, సమానత, సౌకర్యాలు ఉండాలని దోపిడీ పీడన నశించాలని పోరాడిన పార్టీ నాయకత్వానికి, ప్రజలకు అండగా నిలిచాడని అజ్ఞాతవాసంలో ఉన్న అన్నలకు అన్ని తానై పార్టీ, ప్రజా ఉద్యమ అవసరాలు తీర్చాడని చెపుతూ మల్లన్న సేవలను కొనియాడారు. ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ, రైతాంగ పోరాటానికి మద్దతుగా ప్రత్యక్ష పోరాటంలో పాల్గొన్న కామ్రేడ్ వగ్గు మల్లన్న నిజాయితీ కలిగిన విప్లవ రైతు. కూలీ కార్యకర్తగా క్రియాశీలక పాత్రను పోషించాడని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక,వారి ధాన్యాన్ని సకాలంలో కొనకపోవడంతో రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పార్టీ సీనియర్ నాయకుడు అన్ రెడ్డి బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు ఇక్కిరి శ్రీనివాస్, ఆర్.ఉదయ్, పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత, జిల్లా నాయకురాలు సుంకే సుగుణ,ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు మామిడాల సోమయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకుడు నేరేడు స్వామి, మామిడాల బాల మల్లేష్, చిర బోయిన కొమురయ్య, తమ్మడి అంజయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, వంగాల నర్సింహారెడ్డి, గడ్డం మంకయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, నాయకులు పైసా రాందాస్, యెర్రంబెల్లి ఐలయ్య, ఊరడి రామ చంద్రు, ఉచ్చతల మల్లేష్, అయిల యాకయ్య, వడ్ల కొండ బాలరాజు,తమ్మడి రమేష్, పెండ్యాల శ్రీను, బత్తుల రాజిరెడ్డి, కుర్రి మార్కండేయ, కడకంచి బీరయ్య,సుంచు రాములు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పరేడ్ గ్రౌండ్ సభకు భారీగా తరలి రావాలి...

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదగిరిగుట్ట పట్టణంలోని పట్టణ కార్యాలయంలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పరేడ్ గ్రౌండ్ సభను దృష్టిలో పెట్టుకొని సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ... మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయినాక రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి హైదరాబాద్ రావడం మన తెలంగాణ ప్రజల అదృష్టం కారణజన్ముడు ప్రపంచ నేత నరేంద్ర మోడీ తెలంగాణ రావడం చాలా సంతోషం వ్యక్తం చేస్తున్న భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి కావున ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పదో తారీకు రోజున సభకు హాజరు కావాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి నరేష్, కార్యదర్శి ప్రభాకర్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీను, శ్యామ్ సుందర్, బండారపు మల్లేష్, మిర్యాల కృష్ణ, విజయ్ ప్రవీణ్ పాల్గొన్నారు

# ప్రభుత్వం నాయి బ్రాహ్మణుల పట్ల వివక్ష

**యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : ఆత్మకూరు మండలం నాయిబ్రహ్మ సేవా సంఘం గురువారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో అనేకసార్లు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో, సభల్లో నాయి బ్రాహ్మణ వృత్తిని ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ వర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. నిజంగా నాయి బ్రాహ్మణుల పట్ల ప్రేమ, శ్రద్ధ ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మణ వర్గానికే చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని, వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని వేముల బిక్షం కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నాయిబ్రహ్మ సేవా సంఘం మండల అధ్యక్షులు బండి నరేష్, టౌన్ అధ్యక్షులు రాసమల్ల బలరాము, రాసమల్ల దుర్గయ్య, రాచమల్ల నరసింహ, జంపాల చందు, అశోక్, యాదయ్య, బుగ్గ రాములు తదితరు పాల్గొన్నారు




# నోరూరించే.......!

# "మామిడికాయ పప్పుచారు"

**ఇలా చేసి చూడండి! - టేస్ట్ అద్దిరిపోతుంది!**

సమ్మర్ లో చాలా మంది రసం, సాంబార్, పులుసు వంటి కూరలతో తినడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అందుకే, మీకోసం ఒక బ్రహ్మాండమైన వంటకాన్ని తీసుకొచ్చాం. అదే, నోరూరించే "మామిడికాయ పప్పుచారు". ఈ పద్ధతిలో ఒక్కసారి ట్రై చేశారంటే ఎప్పుడూ ఇలానే చేసుకోవడానికి ఇంట్రెస్ట్ చూపిస్తారు. వేడి వేడి అన్నంలో తింటుంటే ఆ టేస్ట్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుంది. అలాగే, దీన్ని రెడీ చేసుకోవడం కూడా చాలా సింపుల్. మరి, లేట్ చేయకుండా ఈ ఘుమఘుమలాడే మామిడికాయ



పప్పుచారును ఎలా రెడీ చేసుకోవాలి? అందుకు కావాల్సిన పదార్థాలేంటో ఇప్పుడు చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు :**

కందిపప్పు – రెండు గ్లాసులు(500 గ్రాములు),ఉల్లిపాయలు – రెండు(మీడియం సైజ్‌వి),టమాటాలు – నాలుగు,పచ్చిమిర్చి – నాలుగైదు పసుపు – కొద్దిగా

**పప్పుచారు కోసం :**

పచ్చిమామిడికాయలు – ఒకట్రెండు(400 గ్రాములు),నెయ్యి – రెండు టీస్పూన్లు,నూనె – ఏడెనిమిది టేబుల్?స్పూన్లు,మెంతులు – కొన్ని,ఆవాలు – ఒక చెంచా జీలకర్ర – రెండున్నర టీస్పూన్లు,ఎండుమిర్చి – నాలుగు ఉల్లిపాయలు – రెండు,పసుపు – కొద్దిగా,కారం – రుచికి తగినంత,ఇంగువ – చిటికెడు,వెల్లుల్లి రెబ్బలు – 15 నుంచి 20,కొత్తిమీర తరుగు – కొద్దిగా

**తయారీ విధానం :**

నోరూరించే ఈ పప్పుచారు తయారీ కోసం ముందుగా ఒక గిన్నెలో కందిపప్పును తీసుకుని శుభ్రంగా కడగాలి. ఆపై అందులో తగినన్ని నీళ్లు పోసి ఒక గంట పాటు నానబెట్టుకోవాలి. ఇలా నానబెట్టుకోవడం ద్వారా పప్పు త్వరగా ఉడుకుతుంది.పప్పు నానేలోపు ఉల్లిపాయలు, టమాటాలను శుభ్రంగా కడిగి పెద్ద సైజ్ ముక్కలుగా కట్ చేసుకోవాలి. అలాగే, పచ్చిమామిడికాయలను శుభ్రంగా కడిగి పెద్ద ముక్కలుగా కట్ చేసుకుని రెడీగా ఉంచుకోవాలి.నెక్స్ట్ గంటపాటు నానబెట్టుకున్న పప్పును మరోసారి కడిగి కుక్కర్ గిన్నెలోకి తీసుకోవాలి. ఆపై అందులో ముందుగా కట్ చేసి పెట్టుకున్న ఉల్లిపాయ ముక్కలు, టమాటా ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కొద్దిగా పసుపు వేసుకోవాలి.తర్వాత పప్పు తీసుకున్న గ్లాసుతో మూడు గ్లాసుల నీళ్లు పోసుకుని ఒకసారి లైట గా కలిపి మూతపెట్టి నాలుగైదు విజిల్స్ వచ్చేంత వరకు ఉడికించుకోవాలి.పప్పు ఉడికేలోపు తాలింపును రెడీ చేసుకోవాలి. ఇందుకోసం స్టవ్ మరో బర్నర్ మీద అడుగు మందంగా ఉండే గిన్నె ఉంచి నెయ్యి, నూనె వేసుకోవాలి.నూనె కాగిన తర్వాత మెంతులు, ఆవాలు, అరటీస్పూన్ జీలకర్ర, ఎండుమిర్చి తుంపలు వేసుకుని వేయించుకోవాలి.అవన్నీ చక్కగా వేగాక సన్నగా కట్ చేసుకున్న ఉల్లిపాయ చీలికలు, కరివేపాకు వేసుకుని ఆనియన్స్ లైట్ గోల్డెన్ కలర్ వచ్చేంత వరకు ఫ్రై చేసుకోవాలి.ఆనియన్స్ వేగాక కాస్త పసుపు, టేస్ట్?కు సరిపడా కారం, ఇంగువ, కొద్దిగా ఉప్పు వేసుకుని ఒకసారి అవన్నీ మంచిగా కలిసేలా మిక్స్ చేసుకోవాలి.ఆ తర్వాత అందులో ముందుగా కట్ చేసి పెట్టుకున్న మామిడికాయ ముక్కలు వేసుకుని ఒకసారి చక్కగా కలుపుకోవాలి.ఆపై పాన్?పై మూతపెట్టి స్టవ్ ను లో ఫ్లేమ్‌లో ఉంచి మామిడికాయ ముక్కలు కాస్త మెత్తబడే వరకు మగ్గించుకోవాలి.అవి మగ్గేలోపు కుక్కర్ లో మెత్తగా ఉడికించుకున్న పప్పును అందులోని ప్రెషర్ మొత్తం పోయాక మూత తీసి పప్పుగుత్తితో అన్నీ కలిసేలా మెదుపుకోవాలి. ఆపై అందులో మీకు పప్పుచారు కావాల్సిన కన్సిస్టెన్సీని బట్టి తగినన్ని నీళ్లు పోసి కలిపి పక్కనుంచాలి.ఇప్పుడు మామిడికాయ ముక్కలు లైట్ గా మగ్గాయనుకున్నాక అందులో ముందుగా మాష్ చేసి పెట్టుకున్న పప్పుచారు మిశ్రమం పోసి ఒకసారి అంతా బాగా కలిసేలా కలపాలి. ఇదే స్టేజ్ లో ఒకసారి టేస్ట్ చెక్ చేసుకుని ఉప్పును అడ్జస్ట్ చేసుకోవాలి.అనంతరం స్టవ్‌ను మీడియం ఫ్లేమ్‌లో ఉంచి ఒక పొంగు వచ్చేంత వరకు ఉడికించుకోవాలి.అది ఉడికేలోపు చిన్న మిక్సీ గిన్నెలో వెల్లుల్లి రెబ్బలు, జీలకర్ర వేసుకుని కచ్చాపచ్చాగా గ్రైండ్ చేసుకోవాలి.నెక్స్ట్ దాన్ని మరుగుతున్న పప్పుచారులో వేసి మరోసారి చక్కగా కలిపి మూడ్నాలుగు నిమిషాలు ఉడికించుకోవాలి.ఇక చివరగా సన్నని కొత్తిమీర తరుగు వేసుకుని కలిపి స్టవ్ ఆఫ్ చేసుకుంటే చాలు.అంతే, సరికొత్త ఫ్లేవర్?తో నోరూరించే "మామడికాయ పప్పుచారు" రెడీ అవుతుంది!.మరి, నచ్చితే మీరూ ఓసారి ఇలా మామిడికాయతో పప్పుచారు ట్రై చేయండి. ఇంటిల్లిపాదీ లొట్టలేసుకుంటూ తింటారు.ఒకవేళ మీరు తక్కువ క్వాంటిటీలో ఈ పప్పుచారు చేసుకోవాలనుకుంటే పప్పుతో పాటు ఇతర పదార్థాలు తగ్గించి తీసుకుంటే సరిపోతుంది.

# రెబ్బెన మండలంలో భాజపా సమావేశం

**తెలంగాణలో అధికారమే లక్ష్యమని ప్రతిజ్ఞ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం గోలేటి కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలు, పట్టకేంద్రం స్థాయి ప్రతినిధుల కీలక పాత్రపై సమావేశంలో చర్చించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భాజపా సాధించిన విజయస్ఫూర్తితో రాబోయే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో అధికారం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని సమావేశంలో ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు, జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్‌కుమార్, మాజీ మండలాధ్యక్షుడు గోలెం తిరుపతి, ప్రధాన కార్యదర్శులు పసుపులేటి మల్లేష్, సునాకర్ తిరుపతి, మండల కోశాధికారి మధుకర్, మండల ఉపాధ్యక్షుడు కొయ్యడ మహేందర్‌గౌడ్, వార్డు సభ్యులు ముంజం అఖిల్, మస్కు తిరుపతి, మహిళా నాయకురాలు బొడ్డు మౌనిక, మండల కార్యదర్శి రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూ. ఇరవై వేల కనీస వేతనం కోసం గ్రామ సంస్థ సహాయకుల నిరవధిక సమ్మె

**మే 18 నుండి రాష్ట్రవ్యాప్త ఆందోళన**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 20 ఏళ్లుగా గ్రామీణ అభివృద్ధి సంస్థ పరిధిలో పనిచేస్తున్న రాష్ట్రవ్యాప్తంగా 18,000 మంది గ్రామ సంస్థ సహాయకులకు కేవలం ?5,000 మాత్రమే చెల్లిస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు మే 18 నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు భారతీయ కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రకటించారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు మహిళా సంఘాలను నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను గ్రామగ్రామాన అమలు చేస్తున్న సహాయకులకు ?5,000 చెల్లింపు అవమానకరమని, ఇది పేదింటి మహిళలపై దోపిడీ అని సంఘం మండిపడింది.గ్రామ సంస్థ సహాయకులను గ్రామీణ అభివృద్ధి సంస్థ ఉద్యోగులుగా గుర్తించడం, ?20,000 కనీస వేతనం అమలు, భవిష్య నిధి, వైద్య బీమా సౌకర్యాలు, అర్హులకు సమన్వయకర్త హోదాలో పదోన్నతులు, సహాయకులకు వ్యతిరేకంగా జారీ చేసిన 58వ ప్రభుత్వ ఉత్తర్వు రద్దు చేయడం ప్రధాన డిమాండ్లుగా ప్రభుత్వం ముందుంచారు. మే 18 నాటికి డిమాండ్లు పరిష్కరించకపోతే గ్రామాల్లో పొదుపు సంఘాల కార్యకలాపాలు స్తంభిస్తాయని, జిల్లా కార్యాలయాలు, మండల కేంద్రాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యాచరణ సమితి కోశాధికారి గజెల్లి భీమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, కృష్ణ, రవి, రజిత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈవో కి వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన ఈవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గత కొన్నేఏళ్లుగా కొత్త టెండర్లు లేకుండా వారి ఇష్టానుసారంగా రాజకీయ పలుకుబడితో వర్తక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కొత్తవారికి అవకాశం లేకుండా తక్కువ కిరాయిలతో దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా రెన్యువల్ కాకుండా వీళ్ళ పలుకుబడితో అడ్డుకుంటున్నారు. స్థానిక నిరుద్యోగులు తక్కువ జీతాలకు దూర ప్రాంతానికి వెళ్లి పని చేయాల్సి వస్తుంది. వీరి వల్ల దేవస్థానానికి నష్టమే కాకుండా భక్తులను కూడా దోపిడికి గురి చేస్తూ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లేకుండా చేస్తున్నారు. ఇట్టి షాపులను మే 31 లోపు వేలం వేయకుంటే జూన్ 1 నుండి స్థానిక నిరుద్యోగులు అందరూ కొండపైకి వెళ్లి కొబ్బరికాయలు పూలు, పండ్లు, వస్త్రాలు అమ్ముకుంటాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుడుగు జీవన్ రెడ్డి, కాటబత్తిని ఆంజనేయులు, దేవ పూజ అశోక్, గుండు నరసింహ, మిరియాల కృష్ణ, సతీష్ బట్టు, వంగపల్లి అరుణ్, బండి అనిల్, మందోజు నరేష్, కర్రె ప్రవీణ్, గుండు కుమార్, ఆరె కుమార్, కొనే ప్రశాంత్, గోపగాని ప్రసాద్, కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.